# బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి, సంక్షేమం

- బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- మద్దతు ప్రకటించిన కాపు కులాల ఐక్యవేదిక ప్రతినిధులు



కమలానగర్‌లో కాపు కులస్తుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, నవంబర్ 17 : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్ కమలానగర్‌లోని కాపు సంఘం భవనంలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కాపు కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కాపు కులస్తుల సమావేశానికి బండారి లక్ష్మారెడ్డి హజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఉప్పల్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాపు కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, హైటెక్‌సిటీ వద్ద ఏడు ఎకరాల స్థలాన్ని కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి కేటాయించారని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని కాపు కులస్తుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సీఎం కేసీఆర్ వంద పడకల వైద్యశాల, డిగ్రీ, జూనియర్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమం, ఎన్నికల మ్యానిఫెస్టోకు అకర్షితులై వివిధ సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు మద్దతు ప్రకటించడం సంతోషకరమని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి కాపు కులసంఘాల ప్రతినిధులు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, కాపు కులాల ఐక్యవేదిక అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస్ రావు, ప్రసాద్ ప్రసగించారు. సమావేశంలో కాపు కులాల ఐక్యవేదిక నాయకులు దేవరకొండ శ్రీనివాస్, నాగు, ఏవీ ఆర్.దత్తు, శంకర్‌బాబు, నాగన్న, మధుసూదన్, లక్ష్మినారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**గంగా జమున తెహజీబ్‌ను కాపాడుకుందాం : బండారి**

ఉప్పల్ : కులమతాలకు అతీతంగా పేదరికాన్ని పారదొలి, దార్శనికతతో పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలని ఆ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన ఉప్పల్‌లో పర్యటించారు. బడీ మసీదులో ప్రార్థనలు చేసి ముస్లిం మైనార్టీలను మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయో రోజుల్లో ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో బద్రుద్దీన్, జహంగీర్, ఆదిల్‌పాషా, ఇర్షాద్, రెహమాన్, షరీఫ్, ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు అండగా ఉంటా : బండారి లక్ష్మారెడ్డి**

చర్లపల్లి : నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ నెహ్రునగర్‌లో మేస్త్రీగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ మృతిచెందాడు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళిఅర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మినారాయణ కుటుంబ సభ్యులను బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ఆశీస్సులు



చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తన జన్మదిన సందర్భంగా శుక్రవారం ఆమె తన భర్త, గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌తో వెళ్లి సీఎం కేసీఆర్‌ను కలిసి అశీస్సులు తీసుకున్నారు. మొక్కను ముఖ్య మంత్రికి అందజేశారు.

– చర్లపల్లి, నవంబర్ 17

## గాంధీనగర్ బస్తీ సమస్యలు పరిష్కరిస్తాం..

- బీఆర్ఎస్ ఉప్పల్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి



గాంధీనగర్ యూత్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న రావుల శ్రీధర్‌రెడ్డి

కాప్రా, నవంబర్ 17 : కాప్రా డివిజన్ గాంధీనగర్ బస్తీలో సమస్యలు పరిష్కరిస్తామని బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి యూత్ అసోసియేషన్ నాయకులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటారని ఆయనతో హామీ ఇప్పించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని వారిని కోరారు. కారు గుర్తుకు ఓటేసి బీఎల్ఆర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కేసీసీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మధుకర్‌రెడ్డి, గాంధీనగర్ యూత్ ప్రతినిధులు సత్యనారాయణ, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బండారికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

ఉప్పల్, నవంబర్ 17 : బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా చిలుకానగర్ డివిజన్‌లో శుక్రవారం కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి, బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిలువాలని కోరారు. సీతారామకాలనీ, రాఘువేంద్రనగర్‌కాలనీ, బాలాజీ ఎన్‌క్లేవ్, ఈస్ట్ కల్యాణపురి, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గూడూరు రమేశ్, రామాంజనేయులు, నరేశ్, శ్రీనాథ్, అతిశేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

**నాచారంలో...**

బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్‌లోని పలు మసీదుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం మైనార్టీలను కలిసి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలువాలని అన్నారు. మ్యానిఫెస్టో కరప్రతాలను పంచి బీఆర్ఎస్ అభ్యర్థి బండారి గెలిపించాలని అభ్యర్థించారు.

**మల్లాపూర్‌లో..**

మల్లాపూర్ : ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగుర వేయడం ఖాయమని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ బాబానగర్, దుర్గానగర్, ఎస్వీనగర్ కాలనీల్లో ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వృద్ధులను కలిసి ఫించన్ వస్తుందా.. అని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో...**

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ భక్షిగూడ కాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో హరినాథ్‌రెడ్డి, సత్తిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, భూపాల్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భారతి, రత్నమాల, గంగారెడ్డి, బాబు, సూర్య ప్రకాశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




చిలుకానగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ భక్షిగూడలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్



నాచారంలో ముస్లిం మైనార్టీల మద్దతు కోరుతున్న సాయిజెన్ శేఖర్



మల్లాపూర్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



ఏఎస్‌రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డి

– చర్లపల్లి, నవంబర్ 17

## రామంతాపూర్‌లో బీఎల్ ఆర్‌కు బ్రహ్మారథం



రామంతాపూర్ వాసవీనగర్‌లో మ్యానిఫెస్టోను అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, నవంబర్ 17 : రామంతాపూర్‌లోని వాసవీనగర్ , కామాక్షిపురం, వివేక్‌నగర్, శ్రీనివాస్‌పురం, పాతరామంతాపూర్, తదితర ప్రాంతాల్లో శుక్రవారం బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మారథం పట్టారు. బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇంటింటికి తిరుగుతూ తనకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. మహిళలు లక్ష్మారెడ్డికి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా బండారి హోటల్‌లో పూరీలు వేశారు.. టైలర్ షాపులో బట్టలు కుట్టారు. ప్రజలు అనేక సమస్యలను ప్రస్తావించగా లక్ష్మారెడ్డి ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అధికారం అందించాలని ఓటర్లను కోరారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, పాలకూర శ్రీకాంత్‌గౌడ్, ముస్తాక్, తిప్పని సంపత్‌కుమార్, కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.